23-07-2003

శ్రావణం 1925 (శక)

డిబిఓడి నెం.బిఎల్.బిసి 5/22.01.001/2003

అన్ని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులకు
(ఆర్ఆర్బి, ఎల్ఎబిలను మినహాయించి)

ఆర్యా!

**బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949లోని సెక్షన్ 23 -**
**ఏటిఎమ్‌ల ద్వారా మూడో కక్షిదారు నిధుల బదిలీ**

18-7-2002న డిబిఓడి జారీ చేసిన ప్రధాన గస్తీ పత్రంలోని పేరా 12.3 గమనించండి. (బిఎల్ బిసి 5/22.01.001/2002) స్వయం చాలక టెల్లర్ యంత్రాలు (స్వటెయ/ ఎటిఎమ్‌లు) ద్వారా అంతర్ ఖాతా బదిలీలను ఒకే వినియోగదారు ఖాతాకు పరిమితం చేయాలని, ఒకే కేంద్రంలో ఒకే వినియోగదారు ఖాతాకు పరిమితం చేయాలని, ఒకే కేంద్రంలో ఒకే వినియోగదారు లేదా వేర్వేరు కేంద్రాలలో ఒకేవినియోగదారుకు పరిమితం చేయాలని సూచించడం జరిగింది.

2. బ్యాంకులనుంచి వచ్చిన అభ్యర్థనలను పరిశీలించిన మీదట ఏటిఎమ్/స్వటెయల ద్వారా దేశంలో ఒకే బ్యాంకులో ఉన్న ఒక వినియోగదారు ఖాతానుంచి మరొక వినియోగదారు ఖాతాకునిధుల బదిలీ వసతిని కల్పించాలని నిర్ణయించింది. ఆదేశాలు, సంబంధిత పత్రాల ఆధారంగా అటు వంటి లావాదేవీలను ఎటిఎమ్/స్వటెయ ల ద్వారా చెల్లింపులకు అనుమతించాలని, వాటి పరిష్కారాలను బ్యాంకులు, వినియోగదారుల మధ్య ద్వైపాక్షిక ంగా చేసుకొని ఇరుకక్షిదార్లకు హక్కులకు, విధులకు లోబడి ఉండాలని, అభిమతాదేశం స్పష్టంగా చట్టపరంగా న్యాయస్థానంలో చెల్లేదిగా ఉండాలని సూచిస్తోంది. ఎటిఎమ్/స్వటియల ద్వారా మూడోకక్షిదారు చెల్లింపులు అనుమతించే ముందు డిశ్చార్జి బాధ్యతను రక్షితంగా నెరవేర్చేందుకు సముచిత చర్యలు తీసుకోవాలి.

3. కంప్యూటరీకృత పరిసరాల్లో అత్యుత్తమ ఆచరణల కరదీపికలో ఆర్బిఐ చేసిన సూచనలను

ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ లో కార్యోన్ముఖ సముదాయములో సూచించిన మార్గదర్శకాలను బ్యాంకులు పాటించి భద్రతా సదుపాయాలను కల్పించాలి.

అంతేకాకుండా 4-2-98న డిబిఎస్ గస్తీ పత్రంలో పేర్కొన్న మార్గదర్శకాలను (సిఓ. ఐటిసి బిసి10/ 31-09-001/ 97-98), 14-6-2001న డిబిఓడి గస్తీ పత్రంలో పేర్కొన్న మార్గదర్శకాలను (కంప్, బిసినెం 130/ 07-03-23/2000-01) మీవిత/ కెవైసి పద్ధతులను పాటించాలి.

4. 18-7-2002న జారీ అయిన డిబిఓడి ప్రధాన గస్తీ పత్రం లోని బిఎల్‌బిసి 3/22.01. 001/ 2002) పేరా 12.3 ఎటిఎమ్ /స్వటెయ విధులలో ''ఒకే వినియోగదారు ఖాతాల పరిమితిని లేదా బ్యాంకు వేర్వేరు వినియోగదారులకు ఒకే కేంద్రం దగ్గర లేదా దేశంలో వేర్వేరు కేంద్రాలకు ఖాతాలలో అంతర్బదిలీ వసతిని కల్పించడమైంది'' అని సవరించడం జరిగింది.

మీ విధేయుడు

**(సి.ఆర్.మురళీధరన్)**

చీఫ్ జనరల్ మేనేజర్

ఇన్‌డిటి. డిబిఓడి నెం. బిల్ /22.01.001/2003

అన్ని ప్రాంతీయ కార్యాలయాలకు ప్రతిని సమాచారం, అవసరమైన చర్యకోసం.

**ఆర్.సి.మిట్టల్**

మేనేజర్